ప్రజాశక్తి

ఆదివారం 5 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఆగని రేషన్ అక్రమ రవాణా

- ఇతర రాష్ట్రాలకు భారీగా ఎగుమతి
- ముఠాల్లో విభేదాలు వస్తేనే పట్టుబడేది

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేషన్ బియ్యం దారి మళ్లుతున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. తెలంగాణ, కర్నాటక, గుజరాత్,తమిళనాడు రాష్ట్రాలకు ఎక్కువగా వీటిని ఎగుమతి చేస్తున్నారు. రేషన్ డీలర్ల హయంలో బియ్యం దారి మళ్లితున్నాయన్న ఆరోపణలతో ఇంటింటికి నాణ్యమైన బియ్యం పేరుతో ఎమ్‌డియూ వాహనాల ద్వారా రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నా అక్రమ రవాణా ఆగడం లేదు. రైసు మిల్లర్లు వీటిని నేరుగా కొనుగోలుచేసి పాలిష్ పట్టి వేర్వేరు సంచుల్లోకి మార్చి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఇటీవల చేబ్రోలు వద్ద గుజరాత్‌కు రేషన్ బియ్యం తరలిస్తుండగా విజిలెన్సు అధికారులు పట్టుకున్నారు. పల్నాడు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమిళనాడు, తెలంగాణకు తరలివెళ్తున్నాయి. డెల్టాలోని పలు మండలాల నుంచి కర్నాటక, గుజరాత్‌కు వెళ్తున్నాయి. కర్లపాలెం మండలం నుంచి ఎక్కువగా గుజరాత్‌కు రేషన్ బియ్యం తరలివెళ్తున్నట్టు అధికారులు గుర్తించారు. రెండునెలల క్రితం కూడా ఇదే ప్రాంతం నుంచి గుజరాత్‌కు భారీగా బియ్యం తరలిస్తుండగా విజిలెన్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

పెదకాకాని వద్ద గతంలో అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

వాహనాల్లో ఇంటివద్దకు రేషన్ సరఫరా జరుగుతున్నా ఇందుకు సంబంధించి వాహనాల నిర్వహాకులే రేషన్ అక్రమ రవాణాలో కీలక భూమిక పోషిస్తున్నారు. బియ్యం కార్డు దారుల నుంచి బయోమెట్రిక్ తీసుకున్న తరువాత తూకం వేసి బియ్యం అందిస్తున్నట్టు ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెంటనే వినియోగదారులకు బియ్యం బదులు సొమ్ములు ఇచ్చిపంపుతున్నారు. రేషన్ బియ్యం వాహనాల్లో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి భారీగా రవాణా అవుతున్న సమయంలోనే పోలీసులు, విజిలెన్సు అధికారులు ఎక్కువగా పట్టుకుంటున్నారు. కానీ వాహనదారులే కార్డు దారులకు బియ్యం బదులు సొమ్ము ఇచ్చి ఆన్‌లైన్‌లోనే అక్రమాలకు పాల్పడుతున్నా పట్టించుకోవడం లేదు. రెవెన్యూ, పౌరసరఫరాల శాఖాధికారులు వాహనదారుల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకుంటూ అక్రమాలపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

రేషన్ బియ్యాన్ని కాకినాడ, కృష్ణపట్నం పోర్టుల ద్వారా ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గతంలో కంటే మెరుగైన బియ్యాన్ని ఇస్తున్నామని వినియోగదారులు వీటిని అన్నంగా వండుకుని భుజిస్తున్నారని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా వున్నాయి. రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి నాణ్యమైన సరుకుగా చూపి ఎగుమతి చేస్తున్నారు. మార్కెట్‌లో బియ్యం ధరలు పెరగడం వల్ల వాహనదారులు

▶ 2లో

ఎండిన పైర్లు కనిపించడం లేదా?

- వ్యవసాయశాఖ మంత్రి వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం
- రైతులకు పరిహారం ఇవ్వకుంటే ఆందోళనలు
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నీటి పారుదల శాఖ మంత్రి మాటలు నమ్మి ఆరుతడి పంటలు సాగు చేసిన నాగార్జున సాగర్ కుడి కాల్వ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయారని, అయినా పల్నాడు జిల్లాను కరువు జిల్లాగా ఎందుకు ప్రకటించలేదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ ప్రశ్నించారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పల్నాడు జిల్లాలోని సాగు భూముల్లో 90 శాతం కుడి కాల్వ ఆయకట్టేనని, అయితే ఈ జిల్లానే సిఎం, మంత్రికి కనిపించినట్లు లేదని అన్నారు. రైతులకు ప్రభుత్వం ఏదో విధంగా నష్టపరిహారం చెల్లించి బాధ్యత వ్యవహరించాలని కోరారు. వ్యవసాయం రంగంపై, రైతుల ఇబ్బందులపై అవగాహన లేని వ్యక్తి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేసి రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి నివేదించాల్సి ఉండగా అదేమీ జరగలేదన్నారు. ఎన్నికల కోసం నిత్యం ప్రచార పర్యటనలు చేస్తున్న మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులకు ఎండిపోతున్న పైర్లు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆరష్ట్రంలో 39 శాతమే సాగైందని, అయితే నరసరావుపేట మండలంలో 30 శాతమే సాగైందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా జిల్లాలోని 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, దీనిపై జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులను సిపిఎం ఆధ్వర్యంలో కలిసి వివరిస్తామని చెప్పారు. మిర్చి పైరును కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితిలో రైతులున్నారని అన్నారు. జిల్లాలో 10 శాతం భూమి బోర్లు బావులు కింద సాగవుతుండగా ఇందులో 5 శాతమై ఇప్పుడు సాగైందని, వారు కూడా నీటికి నానా అవస్థ పడుతున్నారని చెప్పారు. ఏయే పంటలు సాగయ్యాయో వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక తయారు చేయాలని, నష్టపరిహారాన్ని అంచనా వేయాలని కోరారు. రైతులకు నష్ట పరిహారం చెల్లించి చెల్లించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.శివకుమారి. తదితరులు పాల్గొన్నారు.

రైతుల గోడు పట్టని పాలకులు

2లో

వినుకొండ మండలం చీకటీగలపాలెం పరిధిలో దెబ్బతిన్న పైరును పరిశీలిస్తున్న మాజీ మంత్రులు

రైతును ముంచిన ప్రభుత్వం

- రాష్ట్రంలో తాండవిస్తున్న కరువు
- పత్తి, మిర్చికి ఎకరాకు రూ.50 వేలు, పొగాకుకు రూ.30 వేలు పరిహారం చెల్లించాలి
- 470 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి : టిడిపి

6లో

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముస్తఫా

రాష్ట్రంలో సామాజిక విప్లవం

- ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు పెద్దపీట
- గుంటూరు తూర్పు నియోజకవర్గ బస్సు యాత్రలో మంత్రులు నాగార్జున, సురేష్, వేణుగోపాలకృష్ణ

2లో

మజూరిని 50 శాతం పెంచాలని చేనేత ప్రదర్శన

ప్రజాశక్తి-మంగళగిరి

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా చేనేత కార్మికులకు 50 శాతం మజూరీ పెంచాలని కోరుతూ చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వందలాదిమందితో శనివారం ప్రదర్శన చేశారు. పాత మంగళగిరి కళ్యాణమండపం నుండి ప్రదర్శన బయలుదేరి హుస్సేన్ కట్ట, మిద్దె సెంటర్, సాదు సోడా సెంటర్ మీదగా షరాఫ్ బజార్‌లోని మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం అసోసియేషన్ కార్యదర్శి ఆర్.శివసత్యనారాయణకు వినతి పత్రం ఇవ్వగా అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడి మజూరి పెంపుదలపై చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ కన్వీనర్ పి.బాలకృష్ణ మాట్లాడుతూ చేనేత కార్మికులకు మజూరి ఒప్పంద కాలం ఈనెల 19వ తేదీతో ముగుస్తుందని చెప్పారు. ఈ కాలంలో నిత్యవసర సరుకులు ధరలు 100 శాతం పెరిగి కార్మికుల కుటుంబాలు గడవడం కష్టమవుతోందని వివరించారు. కార్యక్రమంలో నాయకులు పి.నాగేశ్వరరావు, ఆర్.పూర్ణచంద్రరావు, జి.ధనుంజయరావు, జెవి సుబ్బారావు, బి.బాలతేడేరు, బి.మోహన్‌రావు, కె.కోటేశ్వరరావు, వి.దుర్గాప్రసాద్, డి.రామారావు, ఎస్.నరసింహారావు పాల్గొన్నారు.

హాస్టల్‌ను సందర్శించిన ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి - చేబ్రోలు: మండలం కేంద్రమైన చేబ్రోలులోని బీసీ బాలి సంక్షేమ హాస్టల్‌ను, శేకూరు పంచాయతీని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి పుస్తకాలను పరిశీలించారు. ట్యాబ్‌ల వినియోగంపై మాట్లాడారు. అనంతరం శేకూరును సందర్శించి అక్కడి ప్రజలు, విద్యార్థులతో మాట్లాడారు.



షాపును ప్రారంభిస్తున్న వెంకట్రావు

రైస్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి : ఉండవల్లి సెంటర్‌లో యశ్వంత్ రైస్ షాపును శనివారం ప్రారంభించారు. పెట్రోల్ బంకు పక్కన నూతనంగా నిర్మించిన షాపును టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ప్రారంభించారు. షాపు యజమాని సిహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ కర్నూల్, నంద్యాల సోనా రైస్‌తో పాటు బ్రాండెడ్ రైస్ తమ దగ్గర దొరుకుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎం.గోపాలరావు, ఎం.పుల్లారెడ్డి, ఎ.మురళీ, బి.రామకృష్ణారావు, ఎల్.సూర్యం, బి.శౌరి, కిరణ్‌కుమార్, బాజీ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల నిర్ణయంపై సిఎంకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కేబినెట్ నిర్ణయించడంపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ తెనాలి డివిజన్ హర్షం వ్యక్తం చేసింది. సత్యన్నారాయణ టాకీస్ రోడ్డు ఫెడరేషన్ కార్యాలయంలో థాంక్యూ సీఎం అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్ర నాయకులు కె.రత్నాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ అనేక పోరాటాలు చేసిందని, ఇళ్ల స్థలాలు సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిందని గుర్తు చేశారు. నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్‌సాగర్ మాట్లాడుతూ అర్హులైన సీనియర్ జర్నలిస్టులను గుర్తించి వారికి కూడా ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో డి.కోటేశ్వరరావు, పి.పున్నయ్య, ఎం.సుబ్బారావు, ఎస్ఎస్ జహీర్, బి.సురేష్‌బాబు, డి.నాగరాజు, కె.సాంబశివరావు, వివిఆర్ నాయుడు,చంద్రశేఖర్, ఎ.సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : జర్నలిస్టులకు నివేశన స్థలాలు కేటాయిస్తూ మంత్రివర్గం ఆమోదంపై ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరెడ్డి, బి.దయాకర్, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ కార్యాలయంలో కేకును కట్ చేశారు.

ఆగని రేషన్ అక్రమ రవాణా

(మొదటి పేజీ తరువాయి)

వినియోగదారులకు కిలో రూ.10 నుంచి రూ.12 వరకు చెల్లిస్తున్నారు. మిల్లర్లు వీటిని పాలిష్ చేసి కిలో రూ.40లకు విక్రయించే వాటిల్లో కలుపుతున్నారు. ఈ విధంగా రేషన్ అక్రమ వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోంది. రకరకాల కారణాల వల్ల రైస్ తినడం తగ్గించడం వల్ల చాలా మంది నాణ్యమైన బియ్యంలో పాలిష్ పట్టిన రేషన్ బియ్యాన్ని కలిపినా గుర్తించడం లేదు. హోటళ్లు, మెస్‌లకు సరఫరా అయ్యే బియ్యంలో ఈ తరహా సరకు ఎక్కువగా ఉంటోంది. జిల్లాలో ప్రజా ప్రతినిదుల అండతోనే రేషన్‌బియ్యం దారిమళ్ళుతున్నాయని తెలిసింది. ఇతర రాష్ట్రాలకు రేషన్ బియ్యం తరలిపోతుండగా ఇప్పటికే పలుమార్లు పోలీసులు, విజిలెన్సు అధికారులు వేర్వేరుగా వీటిని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. అయితే రేషన్ మాఫియాలోని కొంతమంది వ్యక్తుల మధ్య విభేదాలు వచ్చినప్పుడు అక్రమ రవాణ వ్యవహారాలు విజిలెన్సు, పోలీసులకు కొంత మంది వ్యక్తులు సమాచారం ఇస్తున్నారని, మాఫియాలో ముఠాల మధ్య ఒప్పందాలు జరిగితే గుట్టుచప్పుడు కాకుండా తరలిపోతున్నాయని తెలిసింది. వినియోగదారుల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని మిల్లర్లకు, ఇతర అక్రమార్కులకు అమ్ముకుంటున్నారు. వారి నుంచి రూ.30పైన గరిష్టంగా రూ.40 వరకు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు.

రైతుల గోడు పట్టని పాలకులు

వీక్షణం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల ఈఏడాది రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అయినా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, మంత్రులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. పొలాల్లో వాస్తవ పరిస్థితి ఎలా ఉంది? ఏ ప్రాంతానికి నీరు రావడం లేదు? ఎక్కడ ఏ పంట ఎండిపోతోంది? తక్షణం నీటి అవసరం ఎవరికి ఉందన్న అంశాలపై అధికార యంత్రాంగం కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం లేదు. డెల్టాలో కాల్వలకు నీరు విడుదల చేస్తున్నా నీరు చివరి భూములకు వెళ్లని పరిస్థితి నెలకొంది. ఎక్కడో బాపట్ల, వేమూరు నియోజకవర్గాల్లోని చివరి గ్రామాలకు కాకుండా కాల్వలకు సమీపంలో ఉన్న తెనాలి మండలంలో హాఫ్‌పేట, ఖాజీపేట గ్రామాల్లో పంట ఎండిపోయి ఎందుకు పనికి రాకుండా పోయింది.

కాల్వల నిర్వహణా లోపం వల్ల ఈ ఏడాది డెల్టాలోని వరిపైరుకు నీరు ఇచ్చినా కాల్వలకు చేరని పరిస్థితి నెలకొంది. సకాలంలో మరమ్మతుల చేపట్టకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని తెనాలి ప్రాంత రైతులు వాపోతున్నారు. తెనాలి మండలం హాఫ్‌పేటలో తుంగభద్ర డ్రెయిన్‌లో మురుగునీటిని మళ్లించి సాగునీరు తెచ్చుకోవడానికి రైతులు భగీరథ ప్రయత్నం చేశారు. కిలో మీటరు దూరం పైపులు వేసుకుని పొలాలకు నీరు తెచ్చుకోవడం రైతులకు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన అంశంగా మారింది. డెల్టాలో వరి బెట్టకు రావడంతో పంటను కాపాడుకునేందుకు రైతులు రేయింబవళ్లు కష్టపడుతున్నారు. ఇందువల్ల ఒక్కో రైతుకు ఎకరాకు రూ.5 వేల నుంచిరూ.8 వేల వరకు అదనంగా ఖర్చుచేస్తున్నారు. చేబ్రోలు, కొల్లిపుర, పెదకాకాని మండలాల్లోని పలు గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది.

మరోవైపు పల్నాడు జిల్లాలో మిర్చిపంటలను కాపాడుకునేందుకు రైతులు నానా కష్టాలు పడుతున్నారు. మెట్ట ప్రాంతంలో మిర్చి, పత్తి, ఇతర పంటలు ఎండుముఖం పట్టడంతో ట్రాక్టర్ల ద్వారా నీటిని తెచ్చి పొలాలను తడుపుకొంటున్నారు. అక్టోబరులో తాగునీటి అవసరాల పేరుతో సాగర్ కాల్వలకు ఐదు టిఎంసీల నీరు విడుదల చేశారు. సాగుకు ఇవ్వలేదు. అక్టోబరు నెల మొత్తం వర్షం లేకపోవడం వల్ల తీవ్ర వర్షాభావంతో పంటలు ఎండిపోతుండటంతో కడవలతో నీరు తెచ్చి వాటిని బతికించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతులు ఇంతగా ఇబ్బంది పడుతున్నా వారిని పలకరించిన నాథుడు లేరు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు కూడా చాలా మంది పొలాల దరిదాపులకు రావడం లేదు. అధికార పార్టీ నాయకులంతా సామాజిక బస్సు యాత్రల బిజీలో నిమగ్నం అయ్యారు. డెల్టాలో ఉన్న మంత్రి మేరుగ నాగార్జున, పల్నాడు జిల్లాలోని మంత్రులు విడదల రజనీ, అంబటి రాంబాబు ఒక్క రోజు కూడా కాల్వల పరిస్థితిపై పరిశీలన చేయలేకపోయారు. నిత్యం రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలకే పరిమితమైన మంత్రి అంబటి డెల్టా,సాగర్ ఆయకట్టుపై మాత్రం దృష్టి సారించడం లేదనేవిమర్శలు వచ్చాయి. ఎమ్మెల్యేలు, ఎంపిల వద్దకు వచ్చిన వైసిపి నాయకులు నీటి ఎద్దడి సమస్యలను ప్రస్తావించినా మొక్కుబడి అధికారులకు ఫోన్లుచేసి ఆయా ప్రాంతాలకునీటి విడుదలపై ఆదేశాలు ఇస్తున్నారు. అంతేతప్ప రైతులను ధైర్యం చెప్పి నీరు పొలాలకు చేరేందుకు తగిన భరోసా ఇచ్చిన నాయకులు లేరన్న విమర్శలు సర్వత్రా విన్పిస్తున్నాయి.

(ఎ.వి.డి.శర్మ)

రాష్ట్రంలో సామాజిక విప్లవం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వైసిపి సామాజిక సాధికార బస్సుయాత్ర శనివారం నిర్వహించారు. మధ్యాహ్నం 2:45 గంటలకు సంగడిగుంట వైఎస్సార్ విగ్రహం నుంచి బీఆర్ స్టేడియం మీదుగా తొలుత బస్సు యాత్ర కొనసాగింది. అనంతరం మాయాబజార్ మెయిన్ రోడుపై బహిరంగ సభ నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపిలు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యేలు మద్దాల గిరి, ముస్తాఫా, హాఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం, పోతుల సునీత, జంగా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. మంత్రి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక విప్లవానికి తెరతీసిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ అని మంత్రి అన్నారు. చంద్రబాబు హయాంలో వెలివేతలు, అవమానాలు, మోసాలను చూశామని, కానీ వైసిపి సంక్షేమ పాలనే ప్రజలు చూస్తున్నారన్నారు. మంత్రి గోపాలకృష్ణ మాట్లాడుతూ నిజాలు మాట్లాడే జగన్ ముందు చంద్రబాబు ఆటలు సాగవన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఏకం కావాలని ఐక్యంగా సీఎం జగన్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ దాదాపు రూ.2.31 లక్షల కోట్లను డీబీటీ ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సంక్షేమం రూపంలో జగన్ అందించారన్నారు. చంద్రబాబు చెప్పే అబద్దాలను నమ్మి మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత, ఎయిడెడ్ పాఠశాలలో చదివి ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం లేదా పాలిటెక్నిక్ విద్యార్థినులకు ఈఏడాది స్కాలర్ షిపులను అందివ్వనున్నట్టు కమ్మజన సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు సామినేని కోటేశ్వరరావు, చుక్కపల్లి రమేష్ తెలిపారు. శనివారం కమ్మ బాలికల వసతి గృహంలో వారు మీడియాతో మాట్లాడుతూ ప్రతిభ, పేదరికం, గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థినులకు కుల, మతాలతో సంబంధం లేకుండా స్కాలర్ షిప్పులను ఇవ్వనున్నట్టు చెప్పారు. 10వ తరగతిలో జిపిఎ 9 పాయింట్లు, తల్లి దండ్రులు లేని వారికి, వికలాంగులకు 8 పాయింట్లు వచ్చిన వారికి అందిస్తామన్నారు. ఒక్కో విద్యార్థినికి రూ.7 వేలు అందిస్తామన్నారు. దరఖాస్తులను ఈనెల 25 తేదీనాటికి పంపాలన్నారు. సందేహాల నివృత్తి కోసం 83309 34815, 7382620317కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునన్నారు. సమావేశంలో సమితి సభ్యులు వడ్లమూడి నాగేంద్ర, గోరంట్ల పున్నయ్య చౌదరి, బుచ్చయ్య చౌదరి, గుంటుపల్లి కోటేశ్వరరావు, సీతారామయ్య, శివరామకృష్ణయ్య పాల్గొన్నారు.

ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ మేరకు శనివారం స్థానిక రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. నూతన కమిటీ చైర్ పర్సన్‌గా భువనేశ్వరి(డిప్యూటీ తహసీల్దార్, కలెక్టరేట్), కో-చైర్ పర్సన్లుగా వీఎస్ పార్వతి, కే.చిరంజీవి, బీ.శ్రీలక్ష్మి, ఎం.వసుధ, జనరల్ సెక్రటరీలుగా షేక్.జానీబేగం, , సీహెచ్ కావ్య, సీహెచ్ కనకదుర్గ, ఎం.కళ్యాణి, ట్రెజరర్‌గా బి.నాగభార్గవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జెఎసి జిల్లా చైర్మన్ కె.సంగీతరావు, జిల్లా కార్యదర్శి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ జెఎసిలో మహిళా ఉద్యోగుల పాత్ర కీలకం అని పేర్కొన్నారు. హక్కుల కోసం ఉద్యోగులు చేపట్టే కార్యక్రమాలలో మహిళా ఉద్యోగుల భాగస్వామ్యం మరింత పెంచటానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర చైర్మన్ పీ.లక్ష్మి, జనరల్ సెక్రటరీ విజయలక్ష్మి, అసోసియేట్ చైర్మన్ శివకుమారిరెడ్డి, ఆర్టీసీ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర సెక్రటరీ టీవీ భవాని, వెంకమ్మ, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి దివ్య దుర్గ, వీఆర్వోస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అనుపమ ప్రసంగించారు.

అబ్బుర పరచిన వైజ్ఞానిక నమూనాల ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

శనివారం తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్ గుడ్‌న్యూస్ హైస్కూల్లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో వివిధ నమూనాలను ప్రదర్శించి పిల్లలు కాదు పిడుగులు అనిపించుకున్నారు. సైన్స్ ప్రాధాన్యతను వివరిస్తూ 140 రకాల నమూనాలను ఇందులో ప్రదర్శించారు. నక్షత్రాలు, మేఘాలు, సూర్యుడు, చంద్రుడు గురించి వివరించారు. వర్షాలు ఎలా కురుస్తాయో వివరించారు. ప్రాచీన కాలపు రైతులు వ్యవసాయ విజ్ఞానం, సూర్యుడు, చంద్రుడు, వాన ఆధారంగా ఎలా నడిపేవారో ప్రాజెక్టు రూపంలో ఆవిష్కరించారు. ఉగాది పండుగ ప్రాముఖ్యతను చెబుతూ చేదు, తీపి కలయికే జీవితమనే అర్థమొచ్చే విధంగా తెలుగు అక్షరాల్లో లిఖించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు, చెట్లు ఎంత అవసరమో మరో ప్రాజెక్టులో వివరించారు. ప్రాజెక్టుల వల్ల కలిగే ప్రయోజనాలు నీటి పారుదల సౌకర్యాలు వివరించడంతో పాటు నదిలో బోటు ద్వారా ప్రయాణం, సరుకుల చేర వేసే విధానాన్ని వివరించారు. లిఫ్టు ఇరిగేషన్, ఇంటి నిర్మాణం, టెలిస్కోప్, వాటర్ ప్యూరిఫికేషన్ తదితర ప్రాజెక్టుల నమూనాలతో అబ్బురపరిచారు. మొక్కలు పెంచకుండా చెట్లు నరికివేసి ఎంత నష్టం కలుగుజేస్తున్నామో వివరిస్తూ ఒక నమూనా, ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే కాలుష్యం వల్ల కలిగే నష్టాలు, గాలిలో తేమ లేక వాతావరణంలో వస్తున్న మార్పులు ఆయా ప్రాజెక్టులను విద్యార్థులు వివరించారు. సోలార్ ఎనర్జీ విద్యుత్ వాడకంతో పాటు బంగాళాదుంప ద్వారా ఎలక్ట్రిక్ ఫ్రం పొటాటో ప్రాజెక్టు అందరినీ ఆకర్షించింది. పూర్వీకులు ఉపయోగించిన వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించారు. నదులు ఎలా ఏర్పడతాయి, నీరు ఎలా ప్రవహిస్తుంది, ఆ నీరు సముద్రంలో కలకుండా బ్యారేజీలు కట్టి నీటిని ఒడిసి పట్టడంతో పాటు పైనుంచి కురిసే వర్షపు బొట్టును ఒడిసి పట్టడం ఎలాగో మరో ప్రాజెక్టులో చూపించారు. మొత్తం వెయ్యి మంది విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో ఫాదర్ రెవ ఆరోగ్యదాస్, ఫాదర్ అలెగ్జాండర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విగ్రహం కోసం వైసిపి, టిడిపి నాయకుల ఘర్షణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా విగ్రహంపై ఆధిపత్య పోరు వైసిపి, టిడిపి నాయకులు మధ్య ఘర్షణకు దారి తీసింది. ఎంటిఎంసి పరిది . లోని చిర్రా వూరులో ప్రధాన రహదారి కళా క్షేత్రం (లైబ్రరీ సెంటర్) వద్ద ఏర్పాటు చేసిన విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగ వీటి మోహన రంగా విగ్రహం తామంటే, తాము ఏర్పాటు చేశామంటూ చిర్రా వూరుకు చెందిన తెలుగుదేశం సీని యర్ నాయకులు మేకల శివ నాగేశ్వరరావు (నాగయ్య), వైసిపి గ్రామ నాయకులు కాసినేడి బాజీ గంగా ధరరావు శనివారం ఘర్షణకు దిగారు. 1988లో రంగా మరణానంతరం 1989లో ఈ విగ్రహం ఏర్పాటుకు తాడే పల్లికి చెందిన అప్పటి కాంగ్రెస్ నాయకులు దొంతిరెడ్డి అంజిరెడ్డి విగ్రహం పెట్టేం దుకు ఆర్థిక సహా యం అందించారని చెప్పారు. విగ్రహం పెట్టేందుకు దిమ్మ నిర్మాణం చేపట్టి, తన సొంత ఖర్చు తో రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని తాను చేపట్టినట్టు తెలుగు దేశం నాయకులు మేకల నాగయ్య తెలి పారు. 2007వ సంవత్సరం రంగా విగ్రహావిష్కరణకు అప్పటి ఎంపి వల్లభనేని బాలశౌరి, మంగళగిరి ఎమ్మెల్యే మురుగుడు హనుమంతరావును ఆహ్వానించి, గ్రామస్తుల సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విగ్రహం ఏర్పాటు చేశామని బాజీ గంగా ధరరావు తెలిపారు. ఒకరిపై ఒకరు ఘర్షణ దిశగా వాదనకు దిగారు. ఇంతలో తాడేపల్లి పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఇరు వర్గా లను ఇళ్లకు పంపించేశారు. ఇరు పార్టీ నాయకులు వాదనలు విని, గ్రామంలోని పలువురు లైబ్రరీ సెంటర్ వద్దకు చేరుకున్నారు. తాడేపల్లి పోలీసులు రెండు జీబులలో చిర్రావూరు లైబ్రరీ సెంటర్ వద్దకు రంగ ప్రవేశం చేయడంతో, గొడవ సద్దుమణిగింది. వైసిపి, టిడిపి నాయ కులను తాడేపల్లి ఎస్సై వినోద్ కుమార్ పిలిపించి, ఆధారాలు ఏమైనా ఉంటే సాయంత్రం తాడేపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకు రావాలని కోరారు. ఉద్రిక్త వాతా వరణం ఏర్పడకుండా పహారా ఉంచారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-తెనాలి : స్థానిక శాయిబాబా గుడి-నందివెలుగు రోడ్డులో శనివారం పోలీసు శాఖ, రవాణా సిబ్బంది సం యుక్తంగా వాహనదారులను తనిఖీ చేశారు. వాహనాల తనీఖీలో నిబంధనలు ఉల్లంఘించిన వారి నుండి అపరాధ రుసుం వసూలు చేశారు. తనిఖీలలో ఆర్టీవో ప్రసాద్ మోటారు వాహన ఇన్స్పెక్టర్ రాఘవరావు, ట్రాఫిక్ ఎస్ఐ శివరామయ్య, ఎస్ఐ లు రమేష్, సబ్బయ్య, పలువురు సిబ్బంది పాల్గొన్నారు .

అడవి సమీపంలో మహిళ మృతదేహం

ప్రజాశక్తి - రెంటచింతల: మండలంలోని మల్లవరం సమీపంలో కృష్ణా నది ఒడ్డున గల రిజర్వు ఫారెస్ట్ సమీ పంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు ఎఎస్ఐ హనుమంతరావు తెలిపారు. సుమారు 60 సంవత్సరాల వయసు ఉన్న మహిళ ఎర్ర జాకెట్టు, గీతలు ఉన్న చీర ధరించింది. శరీరము పూర్తిగా రంగు మారి పోయి, ఎముకలు కనిపిస్తున్నాయి. నదికి అవతలి ఒడ్డున ఉన్న గ్రామాలకు చెందిన వారై ఉంటారనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గుర జాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే అవకాశం లేనందున డాక్టర్లను అక్కడికే పిలిపించినట్లు తెలిపారు.

చోరీల కేసులో ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి

చెడు వ్యసనాలకు బానిసలై చిల్లర దొంగ తనాలకు పాల్పడుతున్న ఐదుగురు నింది తులను త్రీ టౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. సిఐ రమేష్ బాబు వెల్లడించిన వివ రాల ప్రకారం షేక్ అమరుల్లా, షేక్ మొహి ద్దిన్ తో పాటు మరో ముగ్గురు మైనర్లు దొంగ తనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వ వైద్యశాల వద్ద ఫోన్లో మాట్లాడుతున్న వ్యక్తి పై దాడి చేసి అతని నుంచి ఫోన్, రు 500 అప హరించి పరారయ్యారు. అలాగే మరో ప్రాం తంలో ఆటో బ్యాటరీ, హెూండా యాక్టివా బైక్ను దొంగిలించారు. అపహరణలపై కేసులు నమోదు చేసిన పోలీసులు నింది తులను గుర్తించి వియస్సార్ కళాశాల సమీ పంలో అదుపులోకి తీసుకున్నారు. మైనర్లు ముగ్గురుని గుంటూరుకు జువైనల్ కోర్టుకు, మిగిలిన ఇరువురిని తెనాలి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఆయన అభినందించారు. నిందితుల నుంచి రెండు మొబైల్ ఫోన్లు, ఆటో బ్యాటరీ, హెూండా యాక్టివా స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందన్నారు. ఇంటిముందు నిలి పించిన వాహనాలు, అలాగే ఆటోలలో బ్యాటరీలు దొంగలిస్తూ నిందితులు జల్సాలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రేకుల షెడ్డు కూల్చివేతపై కేసు

ప్రజాశక్తి - తాడికొండ

అక్రమంగా రేకుల షెడ్డును కూల్చిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగార్జున శనివారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం తాడికొండ అడ్డరోడ్డుకు చెందిన మల్లెం వెంకటలక్ష్మి అనే మహిళ గత కొన్ని సంవత్సరాలుగా పున్నమ్మ చెరువు వద్ద రేకులషెడ్డు వేసుకొని జీవనం సాగిస్తోంది. ఇటీవల కొందరు పున్నమ్మ చెరువును అక్రమంగా కొనుగోలు చేశారు. తాము కొనుగోలు చేసిన స్థలంలో వెంకటలక్ష్మికి చెందిన రేకుల షెడ్డు ఉందనే కారణంతో ఎలాంటి సమా చారం ఇవ్వకుండా గత నెల 31న రాత్రి 11:30 గంటల సమయంలో రెండు జెసిబి ల ద్వారా రేకుల షెడ్డును కూల్చి వేశారు. ఇంట్లో ఉన్న సామాన్లను ధ్వంసం చేశారు. వెంకటలక్ష్మి అద్దంకి శ్రీకృష్ణ అనే వ్యక్తిని నిలదీసింది. 'మీ ఇల్లు నా స్థలంలో ఉంది నీ ఇల్లును కూల్చటం నాకు ఐదు నిమిషాల పని.నీవు ఎవరికి చెప్పుకుం టావో చెప్పుకో' అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. కోర్టు ఆర్డర్ ఉన్న తన రేకుల షెడ్డును అకారణంగా కూల్చి వేశారని వెంకటలక్ష్మి వాపోయింది. శ్రీకృష్ణ, ఎర్రం శెట్టి రవి, ఈడే మురళీకృష్ణ, ఉప్పుటూరి అనిల్ కుమార్, ఉప్పుటూరి రవికుమార్ , వాచ్మెన్ పేరయ్యలపై ఈ నెల 2న స్టేష న్లో బాధితురాలు ఫిర్యాదు చేసిందని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No:30/20 21

Between:-
గెల్లి తుకారామ్ తండ్రి వెంకటే శ్వర్లు హిందువు, వ్యాపారం 45 సం.లు, R/o సంతబజార్, మునిపల్లెవారివీధి ,డోర్ నెం.23-11-84, చీరాల టౌన్, చీరాల మండలం, చీరాల DMC..... వాది

V/s

కొత్తమాసు రమేష్ బాబు తండ్రి త్రివిక్రమరావు, 55సంలు హిందువు, వ్యాపారం, R/o. ప్లాట్ నెం.404, 4 వ ఫ్లోరు, లక్ష్మీగణపతి టవర్సు, ఆంధ్ర బ్యాంకురోడ్డు, పాతగుంటూరు, గుంటూరు సిటీ, గుంటూరు DMC .... ప్రతివాది

పై తెలిపిన వాది పై తెలిపిన ప్రతివాదిపై పైతెలిపిన కోర్టులో దావా వేసియున్నంతలో ప్రతివాదికి దావా సమను నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.21-11-2023 కివాయిదా వేసినారు. ఆ రోజున ప్రతివాది పైతెలిపిన కోర్టులో ఉదయం 10 గంటలకు ప్రత్యక్షముగా గాని ప్లీడరు ద్వారాగాని దావావిషయమై ఏమైనా ఆక్షేపణలున్న యెడల తెలియ చేసుకొనవలసినది. అట్లా కానిచో పరోక్షమందు విషయము తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది. 21.11.2023
చీరాల
Dt: 04.11 20 23

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గౌరవ రమేష్‌బాబు
B.SC., LLB అడ్వకేట్ చీరాల.
రావి రమేష్‌బాబు, B,Com,BL
అడ్వకేట్,పర్చూరు
Cell. No. 9949712702.

Notice
IN THE COURT OF THE HON'BLE XII ADDL.DIST. JUDGE::GUNTUR
M.V.O.P.No: 470 / 2022

Between:
Shaik @Gangaram Khasim & Another ... Petitioners
And
Dola Narendra Babu & Others ...Respondents

To,
R-1:- Dola Narendra Babu,
S/o.Krishna, R/o.Door No:17-93,
Patimeedha, Chilakaluripet,
Guntur Dist.,Presently Palnadu Dist.
(Driver of the Lorry (Tipper Lorry) bearing No: AP 07 TM 5678)

పై నెంబరు O.P.ని పిటీషనర్లు షేక్ @ గంగారామ్ షాజహాన్ యాక్సిడెంటులో మరణించినందున నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.14-11-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 14-11-2023

కె.రామకృష్ణా రెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు.

Notice
IN THE COURT OF THE HON'BLE PRL.DIST. JUDGE:: GUNTUR
I.A No: 17 / 2023 in C.M.A.No: /2023

Between:
Lanjepalli Sumithra .... Petitioner/ Appellant
And
Munnangi Venkata Lakshmi & Another ...Respondents

To,
R-1: Munnangi Venkata Lakshmi,
W/o.Srinivasa Rao(JDR),
R/o.Door No.3-29-14,1 st floor, 7 th line,
Krishna Nagar, Guntur .
R-2: Kodamala Padma,
W/o .Prabhudas(DHR),
R/o.Door No.26-26-4/1,Gundarao Pet,
Nagarampalem, Guntur.

పై నెంబరు I.A లో రెస్పాండెంట్స్ అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక సార్లు నోటీసులు పంపినను తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈపేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 20-11-2023 కి వాయిదా వేసినారు.కావున ఆరోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు.లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 20-11-2023

జి.శాంత కుమార్,
పిటీషనర్/ అప్పీలెంట్ తరపు అడ్వకేట్,
9/1 అరండల్ పేట, గుంటూరు.

నోటీసు
మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.99/2021
in
O.S.No.30/2021

Between:-
గెల్లి తుకారామ్ తండ్రి వెంకటే శ్వర్లు హిందువు, వ్యాపారం 45 సం.లు, R/o సంతబజారు మునిపల్లెవారివీధి ,డోర్ నెం:23-11-84, చీరాల టౌన్, చీరాల మండలం, చీరాల DMC ..... పిటీషనరు /వాది

V/s

కొత్తమాసు రమేష్ బాబు తండ్రి త్రివిక్రమరావు, 55సంలు హిందువు, వ్యాపారం, R/o. ప్లాట్ నెం.404, 4వ ఫ్లోరు, లక్ష్మీగణపతి టవర్సు, ఆంధ్ర బ్యాంకురోడ్డు, పాతగుంటూరు, గుంటూరు సిటీ, గుంటూరు DMC ... రెస్పాండెంట్ /ప్రతివాది

పై తెలిపిన పిటీషనరు పై తెలిపిన రెస్పాండెంట్ పై జప్తు కోరుతూ పై నెంబరు పిటిషన్ దాఖలు చేయగా రెస్పాండెంట్ నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.21-11-2023 న పై తెలిపిన కోర్టులో వాయిదా వేసినారు. ఆ రోజున రెస్పాండెంట్ పైతెలిపిన కోర్టులో ఉదయం 10 గంటలకు ప్రత్యక్షముగా గాని ప్లీడరు ద్వారాగాని పిటిషను విషయమై ఏమై నా ఆక్షేపణలున్న యెడల తెలియచేసు కొనవలసినది. అట్లా కానిచో పరోక్షమందు విషయము తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయ డమైనది.

వాయిదా తేది. 21.11.2023
చీరాల
Dt: 04.11 20 23

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గౌరవ రమేష్‌బాబు
B.SC., LLB అడ్వకేట్ చీరాల.
రావి రమేష్‌బాబు, B.Com,BL
అడ్వకేట్,పర్చూరు
Cell. No. 9949712702.

నోటీసు
మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
OS No. 345/2017

Between
బాలనాగు ప్రసన్న కుమార్ మరియు వగైరా ...పిటిషనర్ / వాది
Vs
మేరువ శ్రీనివాసరెడ్డి మరియు వగైరా ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

To
R1:-Meruva Subba Reddy,
S/o Venkateswara Reddy,
R/o D.No.4-21-56/4, Vishnu Nagar,
Sai Baba Road, Guntur City.
R4:-Vidiyala Sukumar, S/o Late Subbaiah Devara, Retired Employee, R/o.
Type 2 No 75/D, G.P.R.A Campus, Indira Nagar, Serilingampalli, Gatchi Boli,
Ranga Reddy Dist, Telangana State.
R11:-Vidiyala Komali Devi, W/o Subbaiah Devara, R/o Door No.3-5-9, Back side Swamy Theater, Pattabhipuram, Guntur.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్లు అయిన మీరు ఐ.ఎ దావా నందు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియచేయమని కోర్టు నోటీసు ఉత్తర్వులు అయిఉన్నవి. **ది.10-11-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట** స్వయముగా గానీ, ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 10-11-2023

కానాదిబొట్ల శ్రీనివాసమూర్తి
పిటీషనర్ తరపున న్యాయవాది, గుంటూరు.

నోటీసు
మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
OS No. 345/2017

Between
బాలనాగు ప్రసన్న కుమార్ మరియు వగైరా ...పిటిషనర్ / వాది
Vs
మేరువ శ్రీనివాసరెడ్డి మరియు వగైరా ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

To
R1:-Meruva Subba Reddy,
S/o Venkateswara Reddy,
R/o D.No.4-21-56/4, Vishnu Nagar,
Sai Baba Road, Guntur City.
R4:-Vidiyala Sukumar, S/o Late Subbaiah Devara, Retired Employee, R/o.
Type 2 No 75/D, G.P.R.A Campus, Indira Nagar, Serilingampalli, Gatchi Boli,
Ranga Reddy Dist, Telangana State.
R11:-Vidiyala Komali Devi, W/o Subbaiah Devara, R/o Door No.3-5-9, Back side Swamy Theater, Pattabhipuram, Guntur.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్లు అయిన మీరు ఐ.ఎ దావా నందు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియచేయమని కోర్టు నోటీసు ఉత్తర్వులు అయిఉన్నవి. **ది.10-11-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట** స్వయముగా గానీ, ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 10-11-2023

కానాదిబొట్ల శ్రీనివాసమూర్తి
పిటీషనర్ తరపున న్యాయవాది, గుంటూరు.

బహిరంగ ప్రకటన

నేను, గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం, డోర్ నెం.1-2, కాపురస్తుడు వనిమిరెడ్డి సీతారామయ్య గారి కుమారుడు వసంతరావు (ఆధార్ నెం.2300 6457 8311) గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా.

నేను దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాసాని శ్రీనివాసరావు గారి నుండి విక్రయం పొంది ద.నెం.23705/2018 ఎస్.ఆర్.ఓ మంగళగిరిలో రిజిష్టరు పొందియున్నారు. సదరు ఆస్థికి లింకు దస్తావేజులు 603/2015, 8562/2013, 9490/2012, 2130/2008, 2951/2003, 18/2007, 6853/2001, 4949/1982 అయివున్నాయి. నేను ది.03-11-2023న ఉదయం గం.11.00లకు ఆత్మకూరు గ్రామం పంచాయితీ ఆఫీసు సెంటర్‌లో గల జిరాక్స్ సెంటర్‌కి వెళ్ళి చూసుకొనగా సదరు దస్తావేజులోని 2130/2008 పోయినదని అది గమనించి ఎంత వెతికినను దొరకలేదు. కావున సదరు దస్తావేజు 2130/2008 ఎవరికైననూ దొరికినచో నాకుగాని మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో అందజేయగలరు మరియు సదరు వ్యక్తికి తగు పారితోషికము యివ్వగలము.

షెడ్యూలు:- గుంటూరు డి॥ మంగళగిరి సబ్-డి, యిలాకా మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఆత్మకూరు గ్రామం తాలూకు డి.నెం.158/సి1, చ.గ.217.2ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:-
తూర్పు: దామర్ల వెంకటేశ్వరరావు, పూట్ల నాగమల్లేశ్వరి గార్ల స్తలము హద్దు, అ.25.7 1/2 లు
దక్షిణం: వెంగల నాగేశ్వరరావుగారి ఆస్తి హద్దు, అ.76.6 లు
పడమర: అ:18.0లు వెడల్పు గల జాయింటు బజారు హద్దు, అ.25.6లు
ఉత్తరం: మోరం దుర్గా ప్రసాద్, మోరం విజయకుమార్ గార్ల స్తలము హద్దు, అ.76.6లు

మంగళగిరి,
ది.05-11-2023

ఇట్లు
వనిమిరెడ్డి వసంతరావు,
తండ్రి.సీతారామయ్య,
డోర్.నెం.1-2, ఆత్మకూరు గ్రామం,
మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా
సెల్ నెం.9247863063

సుందరయ్య కాలనీవాసులకు ఇళ్ల పట్టాలివ్వండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఏళ్ల తరబడి నివసిస్తున్న సుందరయ్య కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ కెఎస్ చక్రవర్తికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ పట్టణీకరణ నేప థ్యంలో పేద ప్రజలు, కార్మికులు అద్దెకు ఇళ్లు దొరకక ఇబ్బంది పడుతున్న తరుణంలో సిపిఎం 2007లో పేదలతోటి సుందరయ్య కాలనీని ఏర్పాటు చేసిందని చెప్పారు. నేటికీ సుందరయ్య కాలనీకి ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం ఇంటి పట్టాలు కూడా మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ కాలనీలో కొంతమంది దళారులు పేదల ఇళ్ల స్థలాలను లాక్కుం టున్నారని, వెంటనే అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు సిపిఎం బృందం వినతిపత్రం అందజేసింది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు రామారావు ,కిషోర్ ,దేవేంద్ర, ప్రభుదాస్, నాగేశ్వరరావు, నాగేంధ అక్కమ్మ ,కుమారి, సత్యనారాయణ, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న పేదలు

మాట్లాడుతున్న డిప్యూటీ రీజినల్ ఉన్నతాధికారి పి దుర్గాప్రసాద్

వ్యవసాయ రుణాలకు ప్రాధాన్యం

ప్రజాశక్తి-ఈపూరు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతుల కోసం వ్యవసాయ పంట రుణాల మంజూరుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ ఉన్నతాధికారి పి.దుర్గాప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన ఈపూరు యూనియన్ బ్యాంక్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ నరసరావుపేట రీజియన్ పరిధిలోని పల్నాడు, బాపట్ల జిల్లాలలో 66 బ్రాంచీలలో రూ. 9 వేల కోట్ల మేర వ్యాపార లావాదేవీలు జరిగినట్లు చెప్పారు. వాటిలో రూ.5 వేల కోట్లు వ్యవసాయ రుణాలు కాగా, రూ.3 వేల కోట్లు డిపాజిట్లుగా ఉన్నాయని, వెయ్యి కోట్ల రూపాయలు ఇతరత్రా రుణాలని వివరించారు. వ్యవసాయానికి అవసరమైన అత్యాధునిక పరికరాల కొనుగోలుకు ప్రత్యేక రుణాలు ఇస్తామని చెప్పారు. ఉద్యోగస్తులకు తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తు నామన్నారు. ఆయనతోపాటు అనుబంధ అధికారి బి.లలితాకర్, ఈపూరు బ్రాంచ్ మేనేజర్ పి.రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లో డే

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే ఫాతిమా విద్యానికేతన్ లో శనివారం ఎల్లో డే నిర్వహించారు విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఎల్లో దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు అందులో భాగంగా పసుపు రంగులో ఉన్న వివిధ రకాల పండ్లు, పూలు, కూరగాయలను ప్రదర్శించి కలర్స్ ను గుర్తించే విధంగా టీచర్లు చిన్నారులకు అవగాహన కల్పించారు పాశ్చాత్య దేశాల్లో నర్సరీ నుంచి రెండో క్లాసు వరకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మర్రెడ్డి ప్రధానోపాధ్యాయులు స్టేఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా మహమ్మద్ బాషాకు పురస్కారం

ప్రజాశక్తి- విజయపురిసౌత్

బాషాను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ వైవిఎన్ చౌదరి

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రతి సంవత్సరం బహూకరించే ఉత్తమ ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పల్నాడు నాలుగు జిల్లాల్లో ప్రతిభ చాటిన ప్రోగ్రామ్ ఆఫీసర్లను ప్రకటించింది. పల్నాడు జిల్లా నుండి విజయపురిసౌత్ లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన షేక్. మొహమ్మద్ బాషాను ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ధ్రువీకరించారు. విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక బాధ్యత ఎంతో ముఖ్యమని, కళాశాల అభివృద్ధి పథంలో నడిచేందుకు, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు జాతీయ పథకం ఎంతో తోడ్పడుతుందని ప్రిన్సిపల్ వైవిఎన్ చౌదరి తెలిపారు. పల్నాడు జిల్లాలో తమ కాలేజీ నుండి డాక్టర్ బాషాను ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్‌గా షీల్డ్ అందుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటి వైస్‌ఛాన్స్‌లర్, ఎన్ఎస్ఎల్ కోఆర్డినేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాగార్జున యూనివర్సిటీ బహూకరించిన షీల్డ్, సర్టి ఫికెట్, మెడల్‌ని విద్యార్థుల సమక్షంలో బాషాను ప్రిన్సిపాల్ సత్కరించారు.

8న చిలకలూరిపేటకు ప్రజారక్షణ భేరి యాత్ర

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గణపవరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నిత్యావసర సరుకుల ధరలు ఎందుకు పెరుగుతున్నాయో ప్రజలకు అర్థం కావడం లేదని, ఉలిపాయలు కొనలేని పరిస్థితి నెల కొందని సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 15 న విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలం లోని వేలూరు, మాను కొందువరి పాలెం, గొట్టిపాడు, మిట్టపాలెం, దండ మూడి, నాగబైరువారి పాలెం, ఈవూరువారు పాలెం పసుమర్రు, గణపవరం, పలు గ్రామాల్లో శనివారం ప్రచా రం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లా డుతూ పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరల పెరుగుదల,విద్యుత్తు ఛార్జీలు, ఆస్తి పన్ను వంటి భారాలను ప్రజలపై మోపుతోందని, కార్మిక చట్టాల రద్దు, ప్రజలపై భారాలు వేసి కార్పొరేట్ సంస్థలకు లాభాలను కట్టబెడుతోందంటూ ప్రభుత్వం తీరుపై విమర్శలు చేశారు. సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర ఈ నెల 8వ తేదీన చిలకలూరిపేట రానుందని, ఆరోజు ఉదయం 9 గం చిలకలూరి పేటలోని కళా మందిర్ సెంటర్ వద్ద బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని బలపరిచే రాష్ట్రం లోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని పిలుపు నిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజారక్షణ భేరీ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పల్నాడు జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. విజయ కుమార్, పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో కాకాని రోశయ్య, పి. శ్రీనివాసరావు, వై.కృష్ణ, పి.గణేష్ పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల నివారణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న బి.రవి

జిల్లాలో మాతా శిశు మరణాల నివారణకు వైద్య ఆరోగ్య శాఖాధికారులు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.రవి అన్నారు. స్థానిక పల్నాడు రోడ్డులోని ఏరియా హాస్పిటల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్ లకు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా హాస్పిటల్ లోని గైనకాలజిస్టులకు శిక్షణ ఇచ్చారు. జిల్లాస్థాయిలో హై రిస్క్ ప్రెగ్నెన్సీపై ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ అండ్ ట్రాకింగ్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా దీనిని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ గతంలో మృతి చెందిన గర్భిణుల ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన నివేదికలు పరిశీలించి, ప్రమాదకర పరిస్థితులను ముందుగానే అంచనా వేయాలని, క్షేత్రస్థాయి నుంచి రిఫరల్ చేసి ప్రత్యేక వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్మాన్ సంస్థ మెడికల్ ట్రైనింగ్ ఆఫీసర్ డాక్టర్ నితీష, డాక్టర్ సుష్మ, గైనకాలజిస్ట్, డాక్టర్ ప్రియాంక, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ జి.చంద్రశేఖర్, డాక్టర్ నాగ పద్మజ, బి సురేఖ ,స్త్రీల ప్రసూతి వైద్య నిపుణులు పాల్గొన్నారు.

శనగ పంటలో అంతర పంటలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట : మండలములోని మానుకొండ వారి పాలెం గ్రామంలో శనివారం ప్రకతి వ్యవసాయ పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి ప్రకతి వ్యవ సాయ పద్ధతులు సాగు చేస్తున్న శనగ రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె శ నగ పంట వేస్తున్న రైతులకు ప్రస్తుతం వర్షపాతం సక్రమంగా ఉందని, తద్వారా ప్రతి రైతు కూడా తమ పంట పొలంలో ప్రతి పది అడుగులకు ఒక డ్రైనేజీ కాలువ అనేది ఏర్పాటు చే సుకోవాలని తెలియజేశారు. శనగ పంటలో అంతర పంటలు గా ఆవాలు, వంగ, టమోటా, నువ్వు లు, సజ్జ, ఆనుములు, ఆముదం, అ లసందలు, ధనియాలు, ప్రొద్దుతిరుగుడు పలు విధములైన అంతర పంటలను రైతులు వేసుకొని అదనంగా ఆదాయం పొందాలని తెలియజేశారు.

8న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 8 న జరుగనున్న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థలు బంద్ వాల్‌పోస్టర్‌ను యువజన విద్యార్థి సంఘాల నాయకులు నరసరావుపేట కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయ రాజు మాట్లాడుతూ 32 మంది యువకుల ప్రాణ త్యాగం , అనేక మంది రైతులు తక్కువ ధర కి భూమి త్యాగం చేసిన

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యార్థి ,యువజన సంఘాల నాయకులు

ఫలితంగా నిర్మించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుంటే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు చూస్తూ కూర్చోవటం బాధాకరమన్నారు. కేంద్రం చర్యలను ఈ పార్టీలు అడ్డుకొక పోగా కేంద్ర బిజెపికి వంతపాడుతూ ఉన్నాయని విమర్శించారు. విభజన హామీల ప్రకారం ప్రభుత్వ రంగంలో నిర్మించాల్సిన కడప ఉక్కు పరిశ్రమను ప్రైవేటు రంగంలో నిర్మించడం రాష్టానికి పాలకులు చేస్తున్న ద్రోహం అన్నారు. ఈ నెల 8 న జరుగనున్న రాష్ట్ర వ్యాప్త బంద్ లో విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్రజలు, విద్యార్థులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. బంద్ అనంతరం కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరు మార్చుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఇంజినీరింగ్ విద్యపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ కె.వి.ఎస్.జి మురళీకష్ణ మాట్లాడుతూ యువత ప్రస్తుత ఆధునిక యుగంలోని సాంకేతికను అందిపుచ్చుకుని పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలు సృష్టించాలని సదస్సులో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రావెల సత్యనారాయణ మొదట ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు అద్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి ప్రచారం

దోకిపర్రు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 15న నిర్వహించే ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లాలోని పలుప్రాంతాల్లో శనివారం ప్రచారం చేశారు.

పెదకాకాని

ఇందులో భాగంగా పెదకాకాని అంబేద్కర్ నగర్, పంచాయతీ ఎరియాల్లో నిర్వహించిన ప్రచారంలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్.శివాజి మాట్లాడారు. కె.సత్యనారాయణ, ఎస్.నీలాంబరం, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. మంగళగిరి మండలం ఆత్మకూరులో ఇంటింటి ప్రచారంలో సిపిఎం శాఖ కార్యదర్శి యు.దుర్గారావు మాట్లాడారు. సిహెచ్.జనార్ధనరావు, జి.అజయ్ కుమార్, వి.రామారావు, సిహెచ్.గిరిధరరావు, డి.పద్మనాభశర్మ, బి.రాంబాబు, సిహెచ్.సీతారామాంజనేయులు, ఆనందం బాబ్జి, జి.కృష్ణ, జి.లక్ష్మి పాల్గొన్నారు. నీరుకొండలో కరపత్రాలతో ప్రచారం చేశారు. నాయకులు ఎం.భాగ్యరాజు, జి.నాగేశ్వరరావు మాట్లాడారు. మేడికొండూరు మండలం డోకిపర్రు, తురకపాలెం, మంగళగిరిపాడు గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేయడంతోపాటు పలుచోట్ల సమావేశాలు నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.శ్రీనివాసరావు మండల కార్యదర్శి బి.రామకృష్ణ మాట్లాడారు. ఎస్‌కె.షరీఫ్, టి.రాజు, ఎం.వెంకటరావు పాల్గొన్నారు. తెనాలి పట్టణం చెంచుపేటలోని మస్టర్ పాయింట్ వద్ద కార్మికులతో సమావేశం నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్ మాట్లాడారు.

ఆత్మకూరు

తెనాలి

వర్సిటీలో వివక్షకు తావులేదు

ఈ నాలుగేళ్లలో అందరి సహకారంతో అభివృద్ధి : వీసీ

ప్రజాశక్తి - ఏఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు అంత ఒక కుటుంబమని, ఇక్కడ ఎటువంటి వివక్షకూ తావులేదని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. వీసీగా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వీసి మాట్లాడారు. తనకు అందరూ సహకరిస్తున్నారని, సాధించిన విజయాలన్నీ అందరి సహకారంతో నేనని చెప్పారు. నూతన కోర్సుల ఏర్పాటుతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. తను ఆశించిన రీతిలో విద్యాపరమైన విస్తరణకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. నాక్ ఉన్నత గ్రేడ్ సాధించడం ప్రధాన లక్ష్యమని, ఆ సత్తా వర్సిటీకి ఉందని అన్నారు. ఈ నాలుగేళ్లలో 108 గ్లోబల్, 59 నేషనల్ ర్యాంకులను యూనివర్సిటీ సాధించిందని, వర్సిటీలో ర్యాగింగ్ పూర్తిగా నిర్మూలించామని చెప్పారు. అనంతరం రెక్టార్ పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ మాట్లాడారు. ప్రిన్సిపల్స్ పి.జాన్సన్, ఈ.శ్రీనివాస్ రెడ్డి, పి.సిద్ధయ్య, యూజీ పరీక్షల కో-ఆర్డినేటర్ సంధ్య కోలే, నూటా అధ్యక్షుడు డాక్టర్ బి.నాగరాజు పాల్గొన్నారు.

అవినీతి నిరోధంపై కెఎల్‌యులో సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలతో పాటు పోస్టర్ ప్రదర్శన ఈ-క్విజ్ పోటీలను నిర్వహించారు. అనంతరం అవినీతి నిరోధకంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఐక్యుఎసి, సాక్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఎసిబి అడిషనల్ ఎస్పీ మహేంద్ర మాతే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుమారు 300 మంది విద్యార్థులు, 100 మంది అధ్యాపకులు చేపట్టిన సమగ్రతా ప్రతిజ్ఞలో ఆయన పాల్గొన్నారు. అవినీతిపై చర్య తీసుకోవాల్సిన అవసర, అవినీతి రహిత భారతదేశం చేయడంలో యువత పాత్రపై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు మానవహారం నిర్వహించారు.

క్రికెట్ కిట్ అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి : సంజీవయ్యనగర్ యువకులకు వైసిపి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డిని సమకూర్చిన క్రికెట్ కిట్‌ను శనివారం అందించారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజు, ఎం.వెంకట్రామిరెడ్డి, ఎం.ప్రకాష్, గోపి, మణికుమార్, బి.రాజు, వెంకటేశ్వరరావు, కొండ పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం ఈనెల 8న చేపట్టిన విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని నాటి విశాఖ ఉక్కు నిర్మాణ సాధన కోసం జరిగిన ఉద్యమ భాగస్వామి డాక్టర్ కొల్లా రాజమోహన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక అరండల్‌పేటలోని పిడిఎస్‌యు కార్యాలయంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులతో కలిసి బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజమోహన్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం 32 మంది ప్రాణాలు అర్పించారని, 67 మంది ప్రజా ప్రతినిధులు రాజీనామా చేశారని గుర్తు చేశారు. రూ.27 వేల కోట్లు అప్పులున్నాయనే పేరుతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటు పరం చేయాలని చూస్తున్న కేంద్రం గనుల కేటాయింపులు ఎందుకు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమానికి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్‌కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాసర్‌జీ, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె.జవహర్‌బాబు, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఎం.కృష్ణకాంత్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె.చైతన్య, ఎస్.కె.వలి పాల్గొన్నారు.

నెలల తరబడి పంచాయతీ కార్మికుల జీతం బకాయిలు

ప్రజాశక్తి-ఫిరంగిపురం

గ్రామ పంచాయితీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. ఏ.పి.గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల సమావేశం ఫిరంగిపురంలో సిహెచ్ రామారావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. నేతాజివ మాట్లాడుతూ తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి గ్రామాల్లో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఫిరంగిపురం కార్మికులకు ఏడు నెలలు, వేములురుపాడు గ్రీన్ అంబాసిడర్లుగా పని చేసిన వారికి 4 నెలలు జీతాలు బకాయిలు ఉన్నాయన్నారు. ఐదేళ్లకు పైగా అతి తక్కువ జీతంతో పని చేసిన గ్రీన్ అంబాసిడర్ లను గత జూన్ నుండి పని నుండి నిలిపివేయడం అన్యాయమని, వారిని పనిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి మస్తాన్‌వలి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు యూనిఫారం, సబ్బులు, నూనెలు, పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. యూనియన్ మండల కార్యదర్శి ఇబ్రహీం మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అధికారులకు నివేదిస్తామని, వారు స్పందించకుంటే పోరాటం తప్పదని స్పష్టం చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు శ్రావణ్, అనోక్, బాలయ్య, జోజిబాబు, ప్రభుదాస్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కార్మికురాలు మృతి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : గుండిమెడకు చెందిన ఉపాధి హామీకూలి దాసరి మణెమ్మ (61) శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందగా శనివారం అంత్యక్రియలు పూర్తి చేశారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రెండేళ్లుగా అనారోగ్య సమస్యలతో ఆమె బాధపడుతున్నారు. మణెమ్మ భౌతికకాయాన్ని సిపిఎం నాయకులు పి.కృష్ణ, బి.సంసోను, బి.వెంకటేశ్వరరావు, పి.భార్గవ్ సందర్శించి నివాళులర్పించారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై జరిగిన పలు ఆందోళనల్లో మణెమ్మ చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు.

వేణును కలిసిన రాజారావు

ప్రజాశక్తి-తాడేపల్లి : రాష్ట్ర చర్మకార సేవా సంఘం అధ్యక్షులు బొల్లా రాజారావు శనివారం పట్టణంలోని బైపాస్‌రోడ్డు వైసిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డిని కలిశారు. కార్యక్రమంలో పట్టణ జెసిఎస్ కన్వీనర్ ఇ.డేవిడ్‌రాజు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎం.ప్రకాష్, మంగళగిరి మండల చర్మకార సేవా సంఘం ప్రెసిడెంట్ ఇ.వందనం తదితరులు పాల్గొన్నారు. వేణుగోపాలసోమిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

సొంతూరులోని ఇళ్ల స్థలాలివ్వండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని మంచికలపూడి గ్రామస్తులకు కంఠంరాజు కొండూరులో కాకుండా మంచికలపూడిలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు గ్రామంలో పలు సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి శనివారం వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేయాలని, మురుగునీటి సమస్యను పరిష్కరించి దోమలు నివారించాలని కోరారు. 60 ఏళ్ల నుండి తోపులో ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్న వారికి ఇళ్ల పట్టాలివ్వాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి జె.బాలరాజు, నాయకులు వై.బ్రహ్మేశ్వరరావు, వై.స్టాలిన్, ఎ.పాములు, అమ్మిరెడ్డి, వై.బాబు ఉన్నారు.

ఎస్‌ఆర్‌ఎంలో ఘనంగా 'నాట్యస్వర' పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో శుక్ర, శనివారాల్లో నాట్యస్వర పేరిట ఇంటర్ యూనివర్సిటీ సంగీత, నృత్య పోటీలు ఘనంగా జరిగాయి. ఎస్‌ఆర్‌ఎం, విఐటీ, పీబీ సిద్ధార్థ, వీవీఐటీ తదితర యూనివర్సిటీలకు చెందిన 80 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. క్లాసికల్. వెస్ట్రన్ విభాగాల్లో మ్యూజిక్, డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. పోటీలను రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమకుమార్ ప్రారంభించారు. డాక్టర్ కేపి సునీత, విశ్వనాథ్, సయంతన్ ఠాకూర్, వెంకటరత్నంలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతల వివరాలు : శాస్త్రీయ సంగీతం (సోలో) పోటీల్లో సిద్ధార్థ కాలేజీ, ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలకు చెందిన శివానంద్ యశస్వి, అశ్వర్థ లక్ష్మిలు మొదటి రెండు బహుమతులను దక్కించుకున్నారు. నృత్య పోటీల్లో వీఐటీ యూనివర్సిటీకి చెందిన శ్రేయాకుమార్, పి.అతినా గెలుసుకున్నారు. శాస్త్రీయ నృత్య పోటీల్లో విఐటీ-ఏపీకి చెందిన లాస్య టీమ్‌కు మొదటి బహుమతి లభించింది. ఎస్‌ఆర్‌ఎంకు చెందిన ఎన్ క్రూ టీమ్ రెండో బహుమతిని దక్కింది. వెస్ట్రన్ గ్రూప్ డ్యాన్స్ పోటీల్లో బీట్ బ్లాస్టర్స్, ఎన్ క్రూ టీములు మొదటి రెండు స్థానాలను పొందాయి. విజేతలకు రిజిస్ట్రార్ ప్రేమకుమార్, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ అనిల్ నిగమ్లు బహుమతులు ప్రదానం చేశారు.

సందేశాత్మకంగా డ్రామా ప్రదర్శన

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎస్పీ బాలసుబ్రమణ్యం డిపార్ట్మెంట్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో విద్యార్థులు శనివారం తొలి ప్రదర్శన ఇచ్చారు. ఈ విభాగంలో ఉన్న నలుగురు విద్యార్థులు వారు రాసిన కథను వారే డైరెక్షన్ చేసుకొని ప్రదర్శించారు. 'నాన్న నేనోచ్చేస్తా' అంశంపై

వేసిన డ్రామా వర్సిటీ విద్యార్థులను ఆలోచింపచేసేలా కొనసాగింది. ప్రేమ వివాహం చేసుకొని చిన్నచిన్న మనస్పర్థలతో భర్తను వదిలి పుట్టింటికి వచ్చిన ఒక అమ్మాయి ఇతివృత్తాన్ని తల్లి మమకారంతో కూడిన అనుభవాన్ని , తండ్రి గారాబాన్ని కళ్లకు కట్టేలా ప్రదర్శించారు. ప్రదర్శనను తిలకించిన వీసీ పి.రాజశేఖర్ తన కుటుంబాన్ని గుర్తు చేసుకున్నారు. ఇటువంటి ప్రదర్శనలు నిరంతరం కొనసాగేలా షెడ్యూల్‌ను రూపొందిస్తామని చెప్పారు. రెక్టార్ పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ స్వరూపారాణి, ఫెర్ఫార్మింగ్ అర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ జి.అనిత, ప్రొఫెసర్ ఎల్‌వి.భూషణ్ పాల్గొన్నారు.

నేడు అందుబాటులో బీఎల్వోలు

ప్రజాశక్తి - క్రోసూరు

ఓటర్ కార్డు దరఖాస్తు చేసేందుకు నమోదు, చేర్పులు, మార్పు ఎన్నికల సంఘం ప్రత్యేకంగా మరో అవకాశం కల్పిస్తోంది. శనివారం ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. నేడు బిఎల్వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు (బిఎల్వి) ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు అందుబాటులో ఉంటారు. 18 ఏళ్లు నిండి ఓటుహక్కు లేకపోయినా, ముసా యిదా ఓటర్ల జాబితాలో ఓటు గల్లంతైనా నేరుగా బిఎల్వో లను కలిసి ఫారం- 6 అందజేయవచ్చు. ఓటరు చేర్పులతో పాటు తొలగింపులు, సవరణల దరఖాస్తులు శిబిరాల్లో అందజేసే అవకాశాన్ని కల్పిస్తున్నారు. బిఎల్వోలతోపాటు గుర్తింపు పొందిన రాజకీయపార్టీల నుంచి బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్) కూడా శిబిరాల్లో పాల్గొనవచ్చు. ఈ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. ముసాయిదా ఓటర్ల జాబితాలు ప్రచురణ తర్వాత నిర్వహిస్తున్న తొలి ప్రత్యేక శిబిరాలు కావడంతో అధికసంఖ్యలో దరఖాస్తులు దాఖలవుతాయని భావిస్తున్నారు. వచ్చే నెల 2, 3 తేదీల్లోనూ ప్రత్యేక ఓటు నమోదు శిబిరాలను నిర్వహించ నున్నారు. డిసెంబరు 9 వరకే ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునే అవకాశముంది. బీఎల్వీలు, వీఆర్వోలు, తహ శీల్దార్, ఫారం-6 అందజేయవచ్చు. ఆన్లైన్ ద్వారా కూడా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్సైట్ల నుంచి ఫారం-6 దాఖలు చేసి ఓటుహక్కు పొందవచ్చు. ఓటుహక్కు కల్పించేందుకు డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో స్వీప్ కార్యక్రలను చేపడుతున్నారు.

ప్రతి దరఖాస్తునూ నిశితంగా పరిశీలించాలి

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ లో బిఎల్ఒ లు అత్యంత జాగ్రత్తగా ఉంటూ అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని తహశీల్దార్ పుల్లారావు తెలిపారు శనివారం బిఎల్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు ఆది వారం తో పాటు డిసెంబరు రెండు మూడు తేదీలలో ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ డేలుగా ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు బిఎల్ఒ లు అప్రమత్తంగా ఉండాలన్నారు ఎటువంటి పొరపాటు చేసిన చర్యలు ఉంటాయి అన్నారు మండలంలో 50 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు.

నిరాహారదీక్ష చేస్తున్న జనసేన నాయకులు

కోర్టు అనుమతితో పాదయాత్ర కొనసాగిస్తాం

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

కోర్టు అనుమతితో సంకల్ప యాత్ర కొనసాగిస్తామని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు అన్నారు. జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వ సంకల్ప యాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జనసేన నాయకులు చేస్తున్న నిరాహారదీక్షలు శనివారం నాటికి మూడో రోజుకు చేరాయి. గురజాల నియోజకవర్గ జనసేన నాయకులు బొర్రా అప్పారావు కు సంఘీభావం తెలిపారు. సిపిఐ నియోజకవర్గ నాయకులు నరిశెట్టి వేణుగోపాల్ ,ఇర్మియాలు బొర్రా కు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, మున్సిపల్ కౌన్సిలర్ ఆర్.సుమన్, నాయకులు ఎన్.నాగేశ్వరరావు, టి.లక్ష్మి పాల్గొన్నారు.

అపోహలు వీడండి.. రక్తదానానికి ముందుకు రండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రక్తదానం పట్ల అపోహలు వీడి యువతతో పాటు ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నరసరావు పేట డిఎస్పీ కెవి మహేష్ అన్నారు. స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శనివారం చేపట్టిన మెగా రక్తదాన శిబిరాన్ని డిఎస్పీ కెవి మహేష్, వాగ్దేవి డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావులు కలిసి ప్రారంభించారు. డిఎస్పీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమాన మన్నారు. వివిధ ప్రమాదాల బారిన పడి రక్తం అందక ఎందరో మృత్యువాత పడు తున్నారన్నారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న వాగ్దేవి డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 60 మంది రక్త దానం చేశారన్నారు. తమ కళాశాల విద్యార్థులు రక్త దానం చేసేందుకు ముందుకు రావడం పట్ల విద్యార్థులను అభినందించారు. రక్తదాతల సంఖ్య పెరగాలని అందుకు యువత ముందుకు రావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్య భారత నిర్మాణానికి పాటు పడాలని ఆకాంక్షించారు. 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, ఒ.నాగేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు, ఎస్. సురేష్‌బాబు, పి.కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్ అభినందించారు. విజయ బ్లడ్ సెంటర్ నరసరావుపేట బ్రాంచి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.వెంకట రమణ మాట్లాడారు. రక్తదాతలకు సావి యో ఫౌండేషన్ ద్వారా రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని బ్లడ్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు.

రక్త దానం చేస్తున్న వాగ్దేవి కళాశాల విద్యార్థులు

రైతును ముంచిన ప్రభుత్వం

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో సాగుతున్న రైతు వ్యతిరేక పాలనతో నేడు రాష్ట్రమంతా రైతులు తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. తీవ్ర వర్షాభావం కరువుతో ఎండిపోయిన పంటలను వినుకొండ మండలం చీకటిగలపాలెం మేజర్ ఆయకట్టు పరిధిలో టిడిపి నేతలు పరిశీలించి నష్టపోయిన రైతులను పరా మర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా చంద్రమోహనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 470 మండలాల్లో కరువు వస్తే రైతు వ్యతిరేక జగన్ రెడ్డి ప్రభుత్వం 103 మండలాల్లో కరువుగా ప్రకటించి వాటిలో 23 మండలాల్లో కరువు తీవ్రత ఉన్నట్లు గుర్తించడం దారు ణం అన్నారు. ఆరుతడికి నీరు ఇస్తామని నోటిపారుదల మంత్రి చేసిన ప్రకటనతో నమ్మి రైతులు పంట సాగు చేసి తీవ్ర వర్షాభావం తో ఎకరాకు లక్ష నుండి లక్షన్నర వరకు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.

ఇందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి నష్టపోయిన మిరప, పత్తి రైతుకు ఎకరాకు 50 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు 30 వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఆరుతడికి నీటి ట్రాన్స్‌పోర్ట్‌పై రాయితీ ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ. ఆంజనేయులు మాట్లాడుతూ ఆరుతడికి సాగునీరు ఇస్తామని ప్రకటించి నీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా నష్టపరిచిన మంత్రి అంబటి రాంబాబుకు మంత్రిగా సాగే నైతిక హక్కు లేదని, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లాలో తీవ్రంగా కరువు తాండవిస్తుంటే కరువు మండలాలుగా ప్రకటించిన వాటి జాబితాలో పల్నాడు లోని ఒక మండలం కూడా లేకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. ఉన్న పంటలను కాపాడేందుకు సాగర్ జలాలను విడుదల చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి నల్లబెల్లి రామకృష్ణారెడ్డి,జిల్లా టిడిపి రైతు కమిటి నాయకులు సాంబిరెడ్డి వినుకొండ మండల పార్టీ అధ్యక్షుడు మాదినేని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వైసిపి ప్రభుత్వం వ్యవసాయం, రైతులు, నీటి పారుదల శాఖను పూర్తిగా గాలి కొదిలేసిందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. స్థానిక పండరీ పురంలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు ప్రభావిత ప్రాంతాల్లో రైతుల దుస్థితి చూస్తే కడుపు తరు క్కు పోతోందన్నారు. సకాలంలో వర్షాలు లేక , అక్కడక్కడా ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ప్రభుత్వం విడుదల చేయక పంటలన్నీ నిలువునా ఎండిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలను ఆదుకోవాలన్న కనీస స్పృహ ప్రభుత్వానికి లేకుండా పోయిందన్నారు. పల్నాడు జిల్లా వినుకొండ ప్రాంతంలో కనీసం ట్యాంకర్ల ద్వారా అయిన పంటల్ని కాపాడుకోవడానికి రైతులు ఆఖరి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అందుకు ఒక తడికి రూ.10 వేల వరకు ఖర్చు అవుతోందని, ప్రభుత్వం కనీసం ఆ ట్యాంకర్ల ఖర్చు కోసమైనా రాయితీ ఇస్తే పంటలు బతుకుతాయని విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఈ ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

'నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది'

ప్రజాశక్తి - వినుకొండ

కరువు మండలాలుగా ప్రతిపక్ష నేతల మాటలు అర్ధరహితమని, వినుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చేందుకు సిఫార్సు చేయడం జరిగిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. శనివారం సాయంత్రం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బ్రహ్మ నాయుడు మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరి స్థితుల్లో రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారని, పంట నష్టపోయిన రైతుల జాబితాను వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి తయారు చేస్తున్నారని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం పరి హారం చెల్లిస్తుందని ఆయన అన్నారు. పంటలను కాపాడుకునేందుకు నాడు టిడిపి ప్రభుత్వం రాయితీ ఇచ్చిందని చెప్పడం మోసపూరితమని ఆరోపించారు.

ఎన్ఎస్పి స్థలంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు లభించాయని, టెండర్ ప్రక్రియ పూర్తికాగానే శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఈ నెల 7వ తేదీన వినకొండలో సామాజిక సాధికారిక బస్సు యాత్ర జరగ నుందని, సాయంత్రం నాలుగు గంటలకు రిటర్న్ రాజు పల్లి గ్రామం నుండి పాదయాత్రగా శివయ్య స్తూపం వద్దకు చేరుకొని మంత్రులు, ఎమ్మెల్సీలు బహిరంగ సభలో ప్రసంగించ నున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పిటిసి రవికుమార్, యాడ్ చైర్మన్ చిన్నబ్బాయి, పట్టణ పార్టీ కన్వీనర్ పిఎస్ ఖాన్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ. మురళి అన్నారు. స్థానిక లింగంగుంట్ల లోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలందరూ బాధ్యత తీసుకోవాలని, పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. మన పర్యావరణం - మన బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. భవిష్యత్ తరాలకు తాగునీరు, మంచి గాలి, మంచి వాతావరణం, మంచి ప్రకృతిని అందించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని, ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.వి. శివ ప్రసాద్,ఏడీఏ సిహెచ్ .రవికుమార్, ఎఓ లు అరుణ చంద్ర, సుజాత, ప్రియదర్శిని, ధనలక్ష్మి, ఎఇఒ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న అధికారులు

రికార్డులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - రెంటచింతల

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి చేసిన పనులకు రికార్డు చేయకపోతే చర్యలు తప్పవని డ్వామా పిడి జోసెఫ్ కుమార్ హెచ్చరించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదికకు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అధ్యక్షత వహించారు. జోసెఫ్ కుమార్ మాట్లాడుతూ 2022- 23 ఆర్థిక సంవత్సరానికి గాను 371 పనులకు సంబంధించి జాబు కార్డులు కలిగిన 11 వేల మందికి 4 కోట్ల 37 లక్షల 91 వేలు చెల్లించగా అందులో రూ.20490 ను రికవరీ చేసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఎపిఒ జయచంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ నరేంద్రారెడ్డి, టిఎలు వెంకయ్య, ఆర్.సామ్యా నాయక్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజా వేదికలో జోసెఫ్‌కుమార్

భవిష్యత్ తరాల కోసం 8న బంద్

జయప్రదం కోసం విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ పిలుపు

ప్రజాశక్తి - తెనాలి

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, కడపలో ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 8న నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ పిలుపునిచ్చారు. తెనాలిలోని ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తానని ప్రకటించిన నాటి నుండి కార్మికులు దీక్షలు చేస్తున్నారని, ఆ దీక్షలు నవంబర్ 8వ తేదీ నాటికి 1000 రోజులు పూర్తి చేసుకుంటాయని చెప్పారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరిస్తే నేడు చదువుతున్న విద్యార్థులు భవిష్యత్‌లో ఉద్యోగావకాశాలు కోల్పోతారని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ తప్ప మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్కటంటే ఒక్కటి కూడా ప్రభుత్వ పరిశ్రమ లేదని గుర్తు చేశారు. కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని శంకుస్థాపన చేసి గాలికి వదిలేశారని, మరోవైపు పెరుగుతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పరిశ్రమలు లేకుండా చదువుకుంటున్న విద్యార్థులు ఎక్కడ ఉద్యోగాలు చేయాలని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ తరాల కోసం చేస్తున్న ఆందోళనల్లో విద్యార్థులంతా భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెనాలి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఉదయ్ ఈశ్వర్, కె.సుభాష్, ఉపాధ్యక్షులు ఎ.సాత్విక్, ఎన్.వినయ్, సహాయ కార్యదర్శులు వై.శశికాంత్, సిహెచ్ నరేంద్ర పాల్గొన్నారు.

ఐక్యతా అభివాదం చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్, ఇతర నాయకులు

క్యాంపెయిన్‌లో పాల్గొన్న అధికారులు, బిఎల్ఒలు

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలకు స్పెషల్ క్యాంపెయిన్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్స్ తెలియజేయటానికి రెండ్రోజులపాటు నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ శనివారం ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న స్పెషల్ క్యాంపెయిన్‌ను ఏఈఆర్ఓలు, సూపర్వైజరీ అధికారులు పరిశీలించారు. ఈ క్యాంపెయిన్‌లో అందే ఫారాల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని బిఎల్ఓలను ఇన్‌ఛార్జి కమిషనర్ పివికె భాస్కర్ ఆదేశించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని 532 పోలింగ్ బూత్‌లలో శని, ఆదివారాల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ జరుగున్నాయని చెప్పారు. క్యాంపుల్లో ప్రజల నుండి నూతన ఓటుకై దరఖాస్తులు, ఓటర్ కార్డ్‌లో చిరునామా, పేరు, పుట్టిన తేది తదితర మార్పుల కోసం అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను క్రమ పద్ధతిలో రికార్డు చేసి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ఓటుపై ఏమైనా అభ్యంతరాలున్నా క్యాంప్ డేస్‌లో బిఎల్ఓల దగ్గర ఉన్న ఓటర్ల లిస్టుని పరిశీలించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓలు అదనపు ఇన్‌ఛార్జి కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటీప్లానర్ ప్రదీప్‌కుమార్, డిప్యూటీ సిటీప్లానర్ కోటయ్య పాల్గొన్నారు.

మెరుగైన సేవలందిస్తున్న కనకమహాలక్ష్మి బ్యాంకు

ప్రజాశక్తి-మంగళగిరి

ఖాతాదారులకు నిత్యం మెరుగైన సేవలందిస్తూ వారి మన్ననలు పొందుతున్న బ్యాంకు కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ అని బ్యాంక్ చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు అన్నారు. శనివారం సాయంత్రం మంగళగిరి బ్రాంచ్ కార్యాలయంలో రజోత్సవాలు సందర్భంగా ఖాతాదారుల సమావేశం జరిగింది. బ్యాంక్ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో 28 శాఖలను నడుస్తున్నాయని 1707 మంది సభ్యులు, రూ.38.38 లక్షల షేర్ ధనం, ఏడుగురు సిబ్బందితో 24 ఏళ్ల కిందట ప్రారంభమైందని, ప్రస్తుతం 17,288 మంది సభ్యులతో రూ.31 కోట్ల షేర్ ధనంతో అర్బన్ కోఆపరేటివ్ రంగంలో ముందంజలో ఉందని వివరించారు. సాంకేతికపరంగా కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా ఖాతాదారులకు సేవలందిస్తోందని అన్నారు. మంగళగిరిలో బ్యాంకులో నిత్యం డబ్బులుండే ఎటిఎం ఏది అంటే కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ అని ప్రజలకు అర్థమయిపోయిందని చెప్పారు. చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమలకు రుణాలు వెంటనే ఇస్తున్నామని, ఇల్లు, అపార్ట్‌మెంట్ కొనుగోలుకు, నిర్మాణానికి, మరమ్మతులకు వెంటనే రుణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ ఖాతాదారులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సిపి రామారావు, జిఆర్‌కె ప్రసాద్, సీఈవో కె.శ్యామ్ కిషోర్, బ్రాంచ్ మేనేజర్ జి.మమత, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బ్యాంక్ చైర్మన్ రాంబాబు

మృతిచెందిన కౌలురైతు కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థికసాయాన్ని అందజేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-తెనాలి

బస్సుయాత్రల పేరుతో ప్రతిపక్షాలను విమర్శిస్తూ కాలయాపన చేస్తున్న అధికార పార్టీనేతలకు, కౌలురైతు మరణిస్తే ఆ కుటుంబాన్ని పరామర్శించే తీరిక లేదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. మండలంలోని కొలకలూరు గురవమాలపల్లెకు చెందిన కౌలురైతు పంటా ఇశ్రాయేలు (55) గతనెల 31న గుండెపోటుతో మృతి చెందిన నేపథ్యంలో ఆ కుటుంబాన్ని టిడిపి నాయకులతో కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శనివారం పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక కౌలు రైతుల పరిస్థితి మరింత దిగజారి పోయిందని, రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రమే ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ కౌలు రైతు మృతిచెం దినా ఆ కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వమూ ఇశ్రాయేలు కుటుం బాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.మాణిక్యరావు, ఎస్.నారాయణప్రసాద్, ఎన్.నాగేశ్వర రావు, గణేష్, కె.కోటేశ్వరరావు, ఎస్.కిరణ్ పాల్గొన్నారు.

ప్రపంచంలో అత్యుత్తమ శాస్త్రవేత్తల జాబితాలో విట్ వర్సిటీ ప్రొఫెసర్లు

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి రాజధానిలోని విట్ విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు 2023 సంవత్సరానికి గాను స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన సర్వే ప్రకారం 'ప్రపంచంలోని టాప్ రెండు శాతం శాస్త్రవేత్తల' ప్రతిష్టాత్మక జాబితాలో నిలిచారు. ప్రొఫెసర్ సచినందన్ మొహంతి(స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్) ప్రొఫెసర్ ఎం.అజీస్, (స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్) ప్రొఫెసర్ సూరిపెద్ది శ్రీనివాస్ (స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్) ప్రొఫెసర్ జయేంద్ర కుమార్ (స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్). వీరికి వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్‌వి కోటారెడ్డి అభినందనలు తెలిపారు. అధ్యాపకులు వారి రంగాలకు చేసిన కృషి, నిబద్ధతకు నిదర్శనంగా ఈ గుర్తింపు రావటం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అన్నారు. జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్), ప్రపంచ క్యూ ఎస్ ర్యాంకింగ్‌లపై ఇది గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యా సంస్థల నాణ్యత, కీర్తిని అంచనా వేయడంలో ఈ ర్యాంకింగ్‌లు ఉపకరిస్తాయని చెప్పారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ స్టాన్‌ఫోర్డ్ 'వరల్డ్ టాప్ 2 శాతం సైంటిస్ట్స్' జాబితాలో విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు ఉండటం విశ్వవిద్యాలయం కీర్తికి మరొక కలికితురాయని అభివర్ణించారు. డాక్టర్ రవీంద్ర ధూలి (డీన్, అకడమిక్ రీసెర్చ్) మాట్లాడుతూ ఈ నలుగురు ప్రొఫెసర్లు సాధించిన ఘనత వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభను పెంపొందించడానికి విశ్వవిద్యాలయ నిబద్ధతను చాటిచెబుతుందని, విద్యారంగంలో విశ్వవిద్యాలయం ప్రతిష్ఠ, గుర్తింపు పెరగడానికి దోహద పడుతుందని అన్నారు.

ముళ్లపొదలను తొలగింపజేస్తున్న ఎస్ఐ రవీంద్రరెడ్డి

రోడ్డు వెంట ముళ్లపొదలు తొలగింపు

ప్రజాశక్తి-కొల్లిపర

ముళ్ల పొదలతో నిండి రహదారులు సరిగా కనిపించకపోవడంతో మండలంలోని కరకట్టపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డుకిరువైపులా ఉన్న పొదల తొలగింపుకు కొల్లిపర ఎస్ఐ ఆర్.రవీంద్రారెడ్డి శనివారం శ్రీకారం చుట్టారు. కొల్లిపర నుండి మున్నంగి వరకు ఉన్న కరకట్టపై పొదలను, ముళ్ల పొదలను పొక్లెయినర్ ద్వారా తొలగింపజేశారు.

పోస్టర్ ఆవిష్కరణలో అయినాల మల్లేశ్వరరావు తదితరులు

వందే విశ్వమాతరం సాహితీ సద్భావనాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, మరో 100 తెలుగు సంఘాల ఆధ్వర్యంలో 'వందే విశ్వమాతరం' పేరిట చేపట్టనున్న సాహితీ సద్భావనా యాత్ర పోస్టర్‌ను స్థానిక శాఖా గ్రంథాలయంలో శనివారం ఆవిష్కరించారు. చిరుమామిళ్ల శ్రీనివాస్ సారధ్యంలో పోస్టర్ ఆవిష్కరణ అనంతరం తెనాలి కన్వీనర్ డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 9న ఆఫ్రికాలోని బోట్స్‌వానా ఇండియన్ హైకమిషన్ కార్యాలయంలో యాత్ర ప్రారంభమవుతుందన్నారు. యాత్రకు తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, వందే విశ్వమాతరమ్ చైర్మన్ జయశేఖర్ తాళ్లూరి, ఆఫ్రికా దేశాల కన్వీనర్ తోటకూర వెంకటేశ్వరరావు, ముఖ్య కార్యనిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్, కన్వీనర్లు డాక్టర్ శిరీష తూనుగుంట్ల, వెంకట్ తరిగోపుల, శ్రీనాద్ కుర్రా సహకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వి.సత్యనారాయణ, ఇవిఎల్ అప్పారావు, ఆళ్ల నాగేశ్వరరావు, నూతలపాటి నాగేశ్వరరావు, లైబ్రేరియన్ కావూరి రమాదేవి, ఆరాధ్యుల ఇన్నా పాల్గొన్నారు.

7న 'వరద గుడి' గ్రంథావిష్కరణ సభ

ప్రజాశక్తి-గుంటూరు

భాషా విభూషణ డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ రచించిన 'మట్టి బండి' పుస్తకంపై ప్రముఖుల ప్రశంసలతో వెలువడిన 'వరదగుడి' గ్రంథావిష్కరణ సభ ఈనెల 7న సాయంత్రం 6 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, అన్నమయ్య కళావేదికపై నిర్వహిస్తామని ఆంధ్ర భాషా ఉద్యమ సమాఖ్య కార్యదర్శి డాక్టర్ వెన్నిశెట్టి సింగారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు గ్రంథావిష్కరణ చేస్తారని, ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు గ్రంథ స్వీకర్త చేస్తారని పేర్కొన్నారు. వక్తలుగా బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆచార్యులు భూదాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ కండిమళ్ల సాంబశివరావు పాల్గొంటారని తెలిపారు.

బహుమతులు పొందిన విద్యార్థులతో వై.వి.ఆంజనేయులు, తదితరులు

చలపతి ఫార్మసీలో ముగిసిన జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజీలో రెండ్రోజులపాటు నిర్వహించిన 'అనాకాన్-2023' జాతీయ సదస్సు శనివారం ముసింది. వివిధ కాలేజీల నుండి వచ్చిన విద్యార్థులు అనలిటికల్ రంగంలో పరిశోధన పత్రాలు, పోస్టర్లు ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమంలో ఇండియా ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ న్యూఢిల్లీ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ్ అన్నపరెడ్డి మాట్లాడుతూ ఫార్మా కంపెనీల తోపాటు అనేకానేక పరిశ్రమల్లో అనాలసిస్ ల్యాబ్స్ ఉంటున్నాయన్నారు. విశ్లేషణాత్మక సామర్థ్యంతోపాటు, ఫలితాలను క్రోడీకరించగలిగే ప్రతిభ విద్యార్థి దశ నుండే కళాశాల స్థాయిలో అలవరుచుకుంటే భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని చెప్పారు. అంతేకాకుండా విద్యార్థులు విశ్లేషణా పరిధిని విస్తరించుకుంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందగలరని అన్నారు. పాఠ్యాంశాలతోపాటు, ప్రయోగపరికరాలపై సాధన చేస్తే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.రామారావు మాట్లాడుతూ 12 కళాశాలల నుండి 200 మందికిపైగా ఈ అనాకాన్-2023లో పాల్గొన్నారన్నారు. ఈ-పోస్టర్ ప్రజంటేషన్‌లో ఊటీలోని జెఎస్ఎస్ కాలేజి ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని ఎస్.హిమ ప్రథమ, రాజమండ్రి వి.జె ఫార్మసీ కాలేజి విద్యార్థి డి.సాయిలోకేష్ ద్వితీయ, గుంటూరులోని హిందూ ఫార్మసీ కాలేజి విద్యార్థిని హెచ్.శ్రీజ భాను తృతీయ బహుమతి పొందారన్నారు. గెలుపొందిన విద్యార్థులకు చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ ఎన్.రామారావు, అతిథులు బహుమతులు ప్రదానం చేశారు.

హార్టు ఫెయిల్యూర్‌కు అత్యాధునిక చికిత్సలు

- సరైన సమయంలో గుర్తించి చికిత్స అందిస్తే జీవన ప్రమాణ స్థాయిని పెంచవచ్చు
- ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు

మాట్లాడుతున్న డాక్టర్ పోతినేని రమేష్‌బాబు, హాస్పిటల్ వైద్య నిపుణులు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

సరైన సమయంలో గుర్తించి చికిత్స అందిస్తే 'హార్టు ఫెయిల్యూర్' రోగుల జీవన ప్రమాణ స్థాయిని పెంచవచ్చని ఆస్టర్ రమేష్ హాస్పటల్ చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అన్నారు. హార్ట్ ఫెయిల్యూర్ అంశంపై అవగాహన కోసం విజయవాడ నగరంలోని ఓ హోటల్‌లో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలోని కణాలకు ఆక్సిజన్, పోషకాలు అందించే ప్రక్రియ గుండె పంపింగ్ చర్యపై ఆధారపడి ఉంటుందన్నారు. గుండె తన సామర్థ్యానికి తగిన విధంగా రక్తాన్ని పంపింగ్ చేయలేని స్థితినే హార్ట్ ఫెయిల్యూర్ అంటారని చెప్పారు. అక్టోబరు 27, 28 తేదీల్లో ఇండియన్ సొసైటీ ఫర్ హార్ట్ అండ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ఆధ్వర్యంలో చెన్నయ్‌లో 'హార్ట్ ఫెయిల్యూర్ వ్యాధి, ఆధునిక వైద్య విధానాలు, ప్రాణాపాయం నుండి తప్పించే వైద్య విధానాలు' అంశంపై అంతర్జాతీయ స్థాయి సదస్సులో తాను వైద్య విధానాలు గురించి వివరించినట్లు తెలిపారు. హార్టు వైఫల్యం చెందడానికి రక్తపోటు, మధుమేహం, గుండెరక్త నాళాల్లో పూడికలు, సైలెంట్ హార్ట్ ఎటాక్ వ్యాధి ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు. ఈ రోగుల్లో ఆయాసం, నీరసం, నిస్సత్తువ, అలసట, కనీస వ్యాయామం లేకపోవడం, శారీరక శ్రమ చేయలేకపోవడం, కాళ్లలో, పొట్టలో వాపు, నీరు చేరడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాల్లోనూ 60 లక్షల మంది కిపైగా హార్ట్ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్నారని అన్నారు. వీరిలో 50 శాతానికి పైగా వ్యాధి నిర్ధారణ ప్రక్రియ ఆలస్యమవుతోందని, క్వాడ్రాపుల్ థెరపీ, ఎమర్జెన్సీ బైపాస్ శస్త్ర చికిత్స ద్వారా హార్ట్ ఫెయిల్యూర్ రోగుల జీవన ప్రమాణాలను ఒక దశాబ్దం పాటు పొడిగించవచ్చని వివరించారు. కొన్ని ప్రత్యేకమైన అత్యాధునికమైన డివైజ్‌ల ద్వారా, క్లిష్టతరమైన కరొనరి ఇంటర్వెన్షన్ ప్రక్రియల ద్వారా హార్ట్ ఫెయిల్యూర్ రోగులకు ఉపశమనం కలిగించవచ్చన్నారు. రక్తపోటు, హృదయ స్పందన రేటు, ఈసీజీ పరీక్షలను అందించే అత్యాధునిక వేరబుల్ డివైజ్‌లను ఇటువంటి రోగులు వాడటం అత్యంత ఉపయోగకరమని అన్నారు. ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ హార్ట్ ఫెయిల్యూర్ వ్యాధి నిర్ధారణ కోసం విజయవాడ, గుంటూరు, ఒంగోలులో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య పరీక్షలైన సిటి క్యాల్షియం స్కోర్, సిటి యాంజియోగ్రామ్, కార్డియాక్ ఎంఆర్ఐ వంటి పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్యేక టెలి ఐసియు విభాగం ద్వారా నిరంతన పర్యవేక్షణతో పాటు ఎక్మో, ఇంట్రా అయోటిక్ బెలూన్ పంప్, ఎల్ వాడ్ వంటి అత్యాధునిక పరికరాలను వినియోగించడంలో నిష్ణాతులైన హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్టు టీమ్, ఎలక్ట్రో ఫిజియాలజిస్టు, క్రిటికల్ కేర్ వైద్య నిపుణులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సదస్సులో ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ సీనియర్ కార్డియాలజిస్టులు డాక్టర్ సోమనాథ్, డాక్టర్ హరిత, డాక్టర్ అనూప్, ఎక్మో స్పెషలిస్టు డాక్టర్ బికాస్ సాహూ, క్రిటికల్‌కేర్ వైద్య నిపుణులు డాక్టర్ ధరణీంద్ర, బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ వై.కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

ప్రైవేటు సెప్టిక్ ట్యాంకర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకర్ల యజమానులు తప్పనిసరిగా జిఎంసి ఎఫ్ఎస్టిపిలోనే అన్‌లోడ్ చేయాలని నగర ఇన్‌ఛార్జి కమిషనర్ పివికె భాస్కర్ చెప్పారు. శనివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరంలోని ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకర్ల యజమానులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఇన్‌ఛార్జి కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా సెప్టిక్ ట్యాంకర్లు నగర పరిధిలో బహిరంగంగా కాల్వల్లో, ఖాళీ స్థలాల్లో వేయకూడదని, నగరపాలక సంస్థ సుద్దపల్లి డొంకలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్టిపి)లోనే అన్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఇక నుండి నిబంధనలకు విరుద్ధంగా సెప్టిక్ ట్యాంకర్లను ప్లాంట్‌లో కాకుండా ఎక్కడైనా అన్‌లోడ్ చేస్తే వెహికిల్ సీజ్ చేయడంతోపాటు భారీ మొత్తంలో జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ట్యాంకర్లు అన్‌లోడ్ చేయడం వల్ల చుట్టుపక్కల వారికి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి ట్యాంకర్ యజమాని తమ వివరాలతో జిఎంసిలో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్‌కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ రవీంద్ర నాయక్, సెప్టిక్ ట్యాంకర్ల యజమానులు పాల్గొన్నారు.

9న వికలాంగులకు జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సమర్ధనం ట్రస్ట్ ఫర్ ది డిసేబుల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో వికలాంగుల కోసం ఈనెల 9న స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిపిఒ, డేటా ఎంట్రీ, ఈ-కామర్స్, రిటైల్, హాస్పిటాలిటీ తదితర ఉద్యోగాలకు 30 కంపెనీలతో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఏదైనా పీజీ విభాగంలో చదువుకున్న 18-35 ఏళ్లుండి, వినికిడి లోపం, తేలికపాటి పిహెచ్ సమస్య ఉన్న నిరుద్యోగ వికాలంగులు వారి బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్‌సైజు ఫొటోతో ఇంటర్వ్యూలకు హాజరు కావాని సూచించారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఇంటర్వ్యూలు ఉంటాయని, జిల్లాలోని దివ్యాంగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కోసం 6364867800, 6364867801 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

గుంటూరులో కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు 28వ శాఖ ప్రారంభం

బ్రాంచీని ప్రారంభిస్తున్న లంకా రఘురామిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

విశాఖలోని అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయంగా ఉన్న కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు తమ 28వ శాఖను గుంటూరులో శనివారం ప్రారంభించింది. ఏపీ చాంబర్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షులు లంకా రఘురామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన శాఖను ప్రారంభించి మాట్లాడారు. అన్ని తరగతుల వారి సంక్షేమానికి సహకార బ్యాంకులు ఎంతగానో దోహదం చేస్తున్నాయని చెప్పారు. సహకార బ్యాంకులతోనే దేశ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ఎం.వీరాచారి మాట్లాడుతూ చిన్న, మధ్యతరగతి ప్రజల అవసరాలకు సహకార బ్యాంకులు ఒక దిక్సూచిలా పనిచేస్తున్నాయని చెప్పారు. బ్యాంకు చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ బ్యాంకు స్థాపించి 25 ఏళ్లు అయిన సందర్భంగా 28వ శాఖను ప్రారంభించుకోవటం సంతోషంగా ఉందన్నారు. 1707 మంది సభ్యులతో రూ.38.38 లక్షల వాటా ధనంతో రూ.130 కోట్ల సొంత నిధులతో పటిష్టంగా ఉందన్నారు. బ్యాంకు నెట్‌వర్త్ రూ.93 కోట్లు దాటిందని, 200 మంది సిబ్బందితో, రూ.802 కోట్ల డిపాజిట్లు, రూ.513 కోట్ల రుణాలతో సుమారు రూ.1315 కోట్ల వ్యాపారం చేస్తున్నట్లు వివరించారు. బ్యాంకు డిపాజిట్లకు ఆర్‌బిఐ వారి డిబిసిజిసి ద్వారా బీమా రూ.5 లక్షల వరకూ వర్తిస్తుందన్నారు. గుంటూరు శాఖకు ఖాతాదారులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ బి.శ్రీనివాసరావు, ఏలూరు కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ వై.గురవయ్య, గుంటూరు ఉమెన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్‌పర్సన్ కె.వి.సుజాత, ఏపీ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ సామినేని కోటేశ్వరరావు, రాష్ట్ర అర్బన్ బ్యాంకుల సమాఖ్య అధ్యక్షులు చిట్టూరి రవీంద్ర పాల్గొని బ్యాంకులోని వివిధ విభాగాలను ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు, సిఇఒ కె.శ్యామ్‌కిషోర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకలు ప్రారంభిస్తున్న కళాశాల చైర్మన్ తదితరులు

కిట్స్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. 2023-24 విద్యా సంవత్సరానికి చెందిన మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులకు వారి సీనియర్ విద్యార్థులు ఆహ్వానం పలికారు. వేడుకలను కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు ప్రారంభించి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకునేలా వివిధ విభాగాలను ఏర్పాటు చేశామని, కేవలం ఉపాధి దిశగానే కాకుండా తమ స్వశక్తితో పారిశ్రామికవేత్తలుగా స్థిరపడటానికి కావాల్సిన నైపుణ్యాలను అందిస్తామని తెలిపారు. విద్యార్థులు పరిశోధన, నూతన ఆవిష్కరణల దిశగా అత్యంత ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహిస్తున్నామని, వారు రూపొందించిన ఆవిష్కరణలు జాతీయ స్థాయి గుర్తింపు పొందాయని చెప్పారు. కళాశాల కార్యదర్శి కోయి శేఖర్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, వివిధ విభాగాధిపతులు మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

అయోధ్యరామిరెడ్డిని కలిసిన డాక్టర్ కొమ్మెర్ల శివకుమార్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రాజ్యసభ సభ్యులు, వైసిపి గుంటూరు, కృష్ణా జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డిని ఆయన నివాసంలో గుంటూరు నగరంలోని ఓ ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొమ్మెర్ల శివకుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వైసిపి చేయించుకున్న అంతర్గత సర్వేలో డాక్టర్ కొమ్మెర్ల శివకుమార్‌ను ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగానూ నాయకుల నుండి అభిప్రాయాలు సేకరించినట్లు తెలిసింది. దీంతోపాటు ఆయన నియోజకవర్గ పరిధిలోని గుంటూరు రూరల్ నల్లపాడుకు చెందిన వ్యక్తి కావడం, ఈ నేపథ్యంలో ఎంపీని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.